క్లుప్తంగా

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓలు


వెంకటేశ్వర్లు

మధిర: మధిర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కొణిజర్ల ఎంపీడీఓగా రోజారాణి


రోజారాణి

కొణిజర్ల: కొణిజర్ల ఎంపీడీఓగా ఎ.రోజారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రుపాలెం ఎంపీడీఓగా సురేందర్..


సురేందర్

ఎర్రుపాలెం: మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా బి.సురేందర్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు పలువురు ఆయన్ని సన్మానించారు. సూపరింటెండెంట్ ఎ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఈఓ జి.శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ భాగం వేణు, జూనియర్ అసిస్టెంట్ వెంకటరత్నం, తదితరులున్నారు.

చింతకాని ఎంపీడీఓగా రామయ్య..


రామయ్య

చింతకాని: చింతకాని ఎంపీడీవోగా రామయ్య బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు రామయ్యకు మండల పరిషత్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

తల్లాడ ఎంపీడీఓగా చంద్రమౌళి..


బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రమౌళి

తల్లాడ: తల్లాడ ఎంపీడీఓగా ఎం.చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంపీడీఓ చంద్రమౌళిని ఈఓఆర్డీ కె.శ్రీదేవి, మండల పరిషత్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి: పట్టణంలోని టౌన్–1 ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నందున బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీనివాసటాకీస్ రోడ్డు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

నేడు వసంత పంచమి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీ జ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గురుకుల టీచర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు


సాయిరాం

బోనకల్: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గురుకుల పాఠశాలల టీచర్ పోస్టుల ఫలితాల్లో గోవిందాపురం (ఎల్)కు చెందిన తమ్మారపు సాయిరాం రాష్ట్రస్థాయి 9వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా సాయిరామ్‌కు తెలంగాణా రజకసేవా సంఘం రాష్ట్ర కమిటీ, కాంగ్రెస్ కమిటీలకు నాయకులు అభినందించారు.

37వ ర్యాంక్ సాధించిన వంశీకృష్ణ..


వంశీకృష్ణ

చింతకాని: గురుకుల బోర్డు పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల ఫలితాల్లో మండలంలోని రేపల్లెవాడకు చెందిన సామినేని వంశీకృష్ణ రాష్ట్ర స్థాయి 37వ ర్యాంక్‌ను సాధించాడు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు మంగళవారం గజ్జెపూజ నిర్వహించారు. అనంతరం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, డ్యాన్స్ మాస్టర్ అనూష, రంగపురి వెంకటేశ్వరరావు, జి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

కారేపల్లి: మండల పరిధిలోని గేటురేలకాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సమ్మక్క–సారక్క గద్దెల ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజులు క్వింటా బియ్యంను కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. బాబోతు తారాచంద్, గడ్డం వెంకటేశ్వర్లు, ధరావత్ భద్రునాయక్, ధర్మసోత్ సూర్య, ఎదల్లపల్లి నారాయణ, గణితి రామారావు, కేలోతు బన్సిలాల్, పూనెం శంకర్ పాల్గొన్నారు.

తప్పొప్పులు సరిదిద్దుతూ..

రూ.500కే గ్యాస్ సిలిండర్‌పై ఇంటింటా ఆరా

- ఆన్‌లైన్ వివరాల ఆధారంగా సర్వే
- ముమ్మరంగా మహాలక్ష్మి దరఖాస్తుల పరిశీలన


ఇంటింట వివరాల సేకరణను పర్యవేక్షిస్తున్న కమిషనర్


ఆన్‌లైన్‌లో వివరాలు సూపర్ చెకింగ్.

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే వంట గ్యాస్ అమలుకు ఇంటింటి పరిశీలన ముమ్మరంగా సాగుతోంది. ప్రజాపాలన సభల్లో మున్సిపాల్టీలతో పాటు అన్ని పంచాయతీలలో ఈ పథకానికి వేలాదిగా దరఖాస్తులు వచ్చాయి. అయితే వీటిలో గ్యాస్ రాయితీ పథకానికి అసంపూర్తిగా సమాచారం ఇవ్వటంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అసంపూర్తి దరఖాస్తులను ఇంటింటా సర్వే ప్రక్రియ చేపట్టింది. పంచాయతీల్లో అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపాల్టీలలో బిల్ కలెక్టర్లు, వార్డు స్పెషలాఫీసర్లు ఈ సర్వేలో నిమగ్నమయ్యారు.

ప్రత్యేక బృందాలతో..

ఖమ్మం కార్పొరేషన్‌తో పాటు సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపాల్టీలలో వార్డుల వారీగా అసంపూర్తి దరఖాస్తులతో ఇంటింటికి వెళ్లి వార్డు స్పెషలాఫీసర్లు, బిల్ కలెక్టర్ల ప్రత్యేక టీమ్‌లు సర్వే నిర్వహించాయి. పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించే బాధ్యతను చేపట్టారు.

దరఖాస్తుల్లో సమాచారం లేక...

మహాలక్ష్మి పథకాన్ని అమలుచేయాలని కోరుతూ దరఖాస్తు దారులు ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల్లో టిక్ పెట్టినప్పటికీ దానికి సంబంధించిన సమాచారం మాత్రం కొంతమంది ఇవ్వలేదు. గ్యాస్‌బుక్‌లోని వినియోగదారుడి నంబరుకు బదులుగా ఎక్కువ మంది సర్వీస్ నంబర్లు రాసి దరఖాస్తు చేసుకున్నారు. మరి కొంత మంది గ్యాస్ సరఫరా చేస్తున్న కంపెనీ పేరు, ఏటా వినియోగిస్తున్న సిలిండర్ల సంఖ్య వివరాలను పొందుపరచాల్సిన చాలా మంది రాయలేదు. సిలిండర్ల సంఖ్య అడిగితే కొందరు కనెక్షన్ నంబరు.. సరఫరా చేస్తున్న సంస్థ పేరు రాయలేదు. భర్త పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉండగా.. భార్య దరఖాస్తు చేసుకోవటం.. అత్తమామల పేరిట గ్యాస్ కనెక్షన్ ఉంటే కుటుంబ సభ్యులు వినియోగించటం వంటివి సర్వేల్లో కన్పించాయి. ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తులను మళ్లీ ఖచ్చితమైన సమాచారంతో సరిదిద్దేలా సంబంధిత అధికారులకు లాగిన్ అవకాశం కల్పించారు.

సత్తుపల్లి మున్సిపాలిటీలో..

సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రజాపాలనలో 9,826 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో మహాలక్ష్మి పథకానికి 3,724 దరఖాస్తుల్లో అసంపూర్తి సమాచారం ఉండడంతో ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించారు. పట్టణంలోని 23 వార్డులకు 23 బృందాలను ఏర్పాటు చేసి సమాచారం సేకరిస్తున్నారు. వీటిలో సరైన వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. అంతేకాకుండా ఆయిల్ కార్పొరేషన్ల నుంచి వినియోగదారుల జాబితాను తెప్పించి సరిద్దిన దరఖాస్తుల సమాచారంతో ఆన్‌లైన్‌లో క్రోడీకరించి దరఖాస్తులను అప్‌లోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.

సూపర్ చెకింగ్ చేస్తున్నాం..



గ్యాస్ రాయితీ పథకానికి అన్ని వార్డులలో ఇంటింటి వివరాల సేకరణ పూర్తి చేశాం. వాటితో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుంచి వచ్చిన గ్యాస్ కనెక్షన్ల వివరాలతో సరిపోల్చుతూ పరిశీలిస్తున్నాం. సూపర్‌చెకింగ్ చేసి అప్‌లోడ్ చేస్తున్నాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

తాగునీటి ఎద్దడి నివారణపై దృష్టి


ఎంపీడీఓ శ్రీనివాసరావును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

చింతకాని: రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలను చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా అయ్యే విధంగా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బోర్లకు మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో పలు శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికలను ప్రవేశపెట్టారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావును సన్మానించారు. తహసీల్దార్ రమేష్, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, అధికారులు, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు రాకపోవటంతో మంగళవారం 30 నిమిషాల పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఖాసీంబీ, కోటేశ్వరరావు, నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ఏన్కూరు: మద్యం తాగి వాహనాలు నడపొద్దని సత్తుపల్లి ఆర్‌టీఓ వెంకటపుల్లారావు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆర్‌టీఓ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కల్లూరు: రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా కల్లూరులో మంగళవారం కళాజాత కార్యక్రమంలో సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంఘం వెంకటపుల్లయ్య, ఎస్ఐ షాకీర్‌లు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరునాళ్లలో దుకాణాల ఏర్పాటుకు వేలం


వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

మధిర: మహాశివరాత్రి సందర్భంగా జరిగే తిరునాళ్లలో దుకాణాలు ఏర్పాటుకు సంబంధించి మంగళవారం మధిర శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. మార్చి 7 నుంచి 11 వరకు ఉత్సవాల సందర్భంగా అధికారులు ముందుగా వేలం పాటలో పాల్గొనే వారి నుంచి డిపాజిట్లు సేకరించారు. కొబ్బరికాయల విక్రయానికి రూ.66 వేలు, లడ్డు ప్రసాదం అమ్మకానికి రూ.34,333, జాయింట్ వీల్ ఏర్పాటుకు రూ.20,00,999కి పలువురు దక్కించుకున్నారు. కొబ్బరి చెప్పల సేకరణ వేలంపాటలో ఎవరూ పాల్గొనకపోవడంతో నిలిచిపోయింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రావు, పరిశీలకులు సమత, సిబ్బంది రాధ పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణలు


ఏన్కూరు: మండల పరిధిలోని కేసుపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సాగబోయిన పాపారావు పరీక్ష ప్యాడులు, పెన్నులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ చైర్లు..

కల్లూరు: తోపుడుబండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 20 స్టడీ చైర్లను నిర్వాహకులు సాధిక్ అలీ అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని చినమండవ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారానికి భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్నారై భాగం రాకేష్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సభ్యులు రాధాకృష్ణ, భాగం పాపారావు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు ధర్మరాజు, సైదులు, పర్చగాని వెంకటరాములు, రమేష్, రవికుమార్, రాంబాబు, సతీష్, జానీ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు యువసేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ జక్కుల ప్రభాకర్ పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్యాడ్లు ఇవ్వటానికి కృషి చేసిన అంజలికి సేవా సమితి తరఫున ధన్యవాదాలు తెలిపారు. సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, పసుమర్తి శ్యామ్, మల్లెల వెంకి, శ్రీనివాస్, తేజ, తీగవరపు కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఏన్కూరు: పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు..


కల్లూరు: స్టడీచైర్లలో విద్యార్థులు..


సత్తుపల్లిరూరల్: ప్యాడ్లు పంపిణీ చేస్తున్న యువసేవ సమితి సభ్యులు


చింతకాని: ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు

న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల సత్తా


అర్హత సాధించిన విద్యార్థులతో యాజమాన్యం

వైరా: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యాన జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలను వెల్లడించగా వైరా శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మొదటి బ్యాచ్‌లో 24 మంది పరీక్షలకు హాజరుకాగా పది మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా మంగళవారం వారిని అభినందించారు. విద్యార్థులు కుర్రా స్వాత్య, కొప్పురావూరి తేజస్విని, బీరెల్లి వెంకటకృష్ణ, శీలం భావన, పిల్లలమర్రి జ్ఞాన ప్రద్యుమ్న, దుగ్గినేని రమ్యశ్రీ, వడ్డె శ్రీముఖి, చావా సుధీర్, భూక్యా యుగేందర్, మిట్టపల్లి ప్రజున్‌ను అభినందించారు. కరస్పాడెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, కుర్రా సుమన్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..


ఎగ్జిబిట్‌తో కీర్తన

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని దంతాల కీర్తన రూపొందిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. వరి సాగులో భాగంగా దమ్ము చేసేటప్పుడు జరిగే ట్రాక్టర్ ప్రమాదాలు నివారించడానికి కీర్తన రూపొందించిన నమూనా పరికరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం కె.ఎల్లారెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు..


సతీష్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎస్‌జేకేఎం జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి అంగిరేకుల సతీష్‌కుమార్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో సతీష్‌కుమార్‌ను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దండం అలివేలు, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య, ఎర్రబోలు నాగేశ్వరరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో మొక్కులు


గద్దెల వద్ద దుర్గాప్రసాద్, నాయకులు

వైరా: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మంగళవారం మేడారం సమ్మక్క సారాలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆయన వెంట నాయకులు పాదిల హరినాథ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పమ్మి అశోక్ తదితరులున్నారు.

సస్యరక్షణ చర్యలతో అగ్గితెగులు నివారణ


వరి పైరును పరిశీలిస్తున్న ఏడీఏ

కల్లూరు/ కల్లూరురూరల్: యాసంగి వరి పంటలో అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఏడీఏ నర్సింహారావు రైతులను కోరారు. కల్లూరు మండలంలోని యాసంగి వరి పొలాలను మంగళవారం పరిశీలించారు. పొలాల పరిశీలనలో కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించారు. ఈ మేరకు రైతులకు సమస్యరక్షణపై అవగాహన కల్పించారు. కాండం తొలుచు పురుగు నివారణగాను క్లోరోనా ట్రినిపాల్ మందును 0.3 ఎంఎల్ లీటర్ నీటికి లేదా టిట్రానిపోల్ 0.5 ఎంఎల్ లేదా కార్బస్ హైడ్రోక్లోరైడ్ మందును రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదే విధంగా అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లోజోల్ మందును 0.6 గ్రాములు లీటరు నీటికి లేదా ఐసోప్రోథామిన్ మందును 0.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అడవి జంతువులను వేటాడితే చర్యలు


కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ, ఎస్సై

కారేపల్లి: అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు ఉంటాయని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు హెచ్చరించారు. మంగళవారం కారేపల్లి పోలీసు స్టేషన్‌లో మండలంలోని అటవీ ప్రాంతాలకు చెందిన, గతంలో అడవి జంతువులను విద్యుత్ తీగలు అమర్చి వేటాడిన కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని బాజుమల్లాయిగూడెం ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వేటాడే క్రమంలో ఒక వ్యక్తి నాలుగు నెలల క్రితం విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడని, ఈ కేసులో ముగ్గురు నిందితులు నాలుగు నెలలుగా జైలులోనే ఉన్నారన్నారు. ఎవరైన అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువులను వేటాడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

అవార్డు అందజేత

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు తుమ్మల రాణాప్రతాప్‌కు డిస్ట్రిక్ట్ మిలీనియం ఫార్మర్ ఆఫ్ ఇండియాన్ అవార్డు వరించింది. న్యూఢిల్లీలోని కృషి జాగరన్ అండ్ అగ్రికల్చర్ సంస్థ బాధ్యులు సోమవారం ఆయనకు సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందజేసి సన్మానించారు.

ఆదాయపన్నుపై అవగాహన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కామర్స్ విభాగం ఫ్యాకల్టీ ఫోరం ఆధ్వర్యాన ఆదాయ పన్నుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కామర్స్ విభాగాధిపతి సారంగపాణి మాట్లాడుతూ ఆదాయపన్ను నిర్దిష్ట నిబంధనలు, మార్గదర్శకాలు, ప్రాథమిక వర్గాలు, పన్ను రేట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్, డాక్టర్ కృష్ణారావు, పి.రామచంద్రరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

విటమిన్ ఏ ద్రావణం పంపిణీ

తల్లాడ: మండలంలో మంగళవారం నుంచి ఈనెల 19 వరకు విటమిన్ ఏ ద్రావణం 9 నెలలు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పంపిణీ చేయనున్నట్లు మండల వైద్యాధికారి రత్న మనోహర్ అన్నారు. మంగళవారం ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ద్రావణాన్ని పంపిణీ చేశారు. సూపర్ వైజర్ పెద్ద పుల్లయ్య, సీహెచ్‌ఓ భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్

సాక్షినెట్‌వర్క్: పరిశా సీతారత్నం చారిటబుల్ టాలెంట్ టెస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మధిర, బోనకల్, కొణిజర్ల, చింతకాని, ఏన్కూరు మండలాల్లోని పలు పాఠశాలల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో గెలిచిన విజేతలు ఈ నెల 18న నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

'చలో నల్లగొండ'కు నాయకులు


నాయకులతో వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి: కృష్ణానదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన నల్లగొండలో నిర్వహిసున్న భకు సత్తుపల్లి నుంచి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యాన మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఎస్‌కె.రఫీ, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, పభాకర్, బాలాజీరెడ్డి, వాసురెడ్డి, కొత్తూరు ఉమామహేశ్వరరావు, పెద్దిరాజు, నాగయ్య పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో మాజీ ఎమ్మెల్యే సండ్ర జెండా ఊపి ర్యాలీ ప్రారంభించగా ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కోటారెడ్డి, భద్రరాజు, ఇంజం కృష్ణార్జున్‌రావు, కోడూరి వీరకృష్ణ, టి.రఘు పాల్గొన్నారు.

చింతకాని: నల్లగొండ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తరలివెళ్లారు. జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు మంకెన రమేష్, లచ్చయ్య, షేక్ షిలార్ సాహెబ్, మదార్ సాహెబ్, సిలివేరు సైదులు, అంబటి వెంకటి ఉన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ

సత్తుపల్లి: మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌ల లోని విద్యార్థులకు మండల సాంఘికశాస్త్రం ఫోరం ఆధ్వర్యాన మంగళవారం స్థానిక ఎన్టీఆర్‌నగర్ హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు మండల విద్య నోడల్ అధికారి నక్కా రాజేశ్వరరావు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సరోజిని, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి


మధిరరూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక గోల్డ్‌స్పాట్ కంపెనీ వద్ద కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడగా నాయకులు చలమాల విఠల్, కొలికపోగు సర్వేశ్వరరావు, ప్రసాద్, రాజేష్, జిలాని, చారి, హేస్సేన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మధిరరూరల్: బంద్ జయప్రదం చేయాలని కోరుతూ మధిర పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు నరసింహారావు, రవిబాబు, కిషోర్, కోనా ధనికుమార్,మురళి, ప్రభాకర్ పాల్గొన్నారు.

వైరారూరల్: దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. తోట నాగేశ్వరరావు, కిలారు శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనారాయణ, చంద్ర వెంకట్రావు, రాంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుబల్లి: సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఎంబంజర్ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయంతిరుపతిరావు, కార్మికులు లక్ష్మీ, ఉమా, ధనలక్ష్మి, రాధా, కృష్ణవేణి, సరస్వతి, కమలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని దొడ్డా కృష్ణయ్య భవనంలో నిర్వహించిన పార్టీ మండల స్థాయి సమావేశంలో మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వర్ రావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొణిజర్ల: దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని చిన్నగోపతిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, నాయకులు వెంకటేశ్వర్లు, వెంకన్న, సుదర్శన్, వెంకట లక్ష్మీ నారాయణ, కోటేశ్వరరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

బోనకల్: సమ్మెను విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నాయకులు కోటేశ్వరావు, దుర్గారావు, నాగేశ్వరరావు, ఆనందరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ప్రసాదరావు, గోర్కె, సైదులు, బూర్గుల అప్పారావు, వెంకటేశ్వరరావు, భద్రునాయక్ ఉన్నారు.


వైరారూరల్: ప్లకార్డులతో నాయకుల ప్రదర్శన


సత్తుపల్లిరూరల్: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు